పల్లవి. స్వామి స్వరూప సంవిత్తి నిచ్చిన,
రామానుజ స్వామి ఋణగ్రస్తులము. ||స్వామి||

అనుపల్లవి. తిరువేంకటేశుని తత్వము తెలిపిన,
ఆళ్వారులందరికి ఆత్మ వందనము! ||స్వామి||

1. నారాయణ నుతి విధులను తెలిపిన,
నారద స్వామికి నిత్య వందనము,
శౌరి సంసేవన సంపూర్తి తెలిపిన,
గురులు వైష్ణవులకు గరిమ వందనము. ||స్వామి||

2. భాగవత చరితను జగతి కందించిన,
నిగమ గురు వ్యాసునికి నమ్ర వందనము,
జగత్ విఖ్యాత భక్త పోతన్నకు,
తగు రీతి శ్రద్ధతో శిరో వందనము. ||స్వామి||

3. శ్రీధరుని సేవించు మార్గము తెలిపిన,
పెద్ద జీయరుకు పాద వందనము,
నిద్ర మునిగిన మాకు చైతన్య మిచ్చెడి,
వేది చిన జీయరుకుభక్తి వందనము. ||స్వామి||

4. వెన్నుని కీర్తి గానము చేసిన,
అన్నమయ్యలకు అమల వందనము,
ఎన్నెన్నో రీతుల ఏడు కొండల వాని,
సన్నుతించెడి మనకు స్వీయ వందనము. ||స్వామి||

రమాకాంతరావు చాకలకొండ ఆదివారం, 02 జూన్ 2013